# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

శుక్రవారం 21 నవంబర్ 2025 పేజీలు 8


# ఒకేసారి 130 మందికి ప్రమోషన్లు.. రేవంత్ సర్కార్ కీలక ఉత్తర్వులు

- పంచాయతీ రాజ్ శాఖలో ఉద్యోగులకు పదోన్నతులు
- ఏడేళ్ల తర్వాత కార్యదర్శులకు సూపరింటెండెంట్లుగా ప్రమోషన్
- ఒకేసారి 130 మంది సీనియర్ అసిస్టెంట్లకు పదోన్నతి
- ప్రభుత్వ నిర్ణయంపై ఉద్యోగ సంఘాల హర్షం
- ఔట్ సోర్సింగ్ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని వినతి



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగులకు శుభవార్త అందించింది. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతుల ఫైల్‌కు మోక్షం కల్పిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో సుమారు 140 మందికి పైగా ఉద్యోగులకు ప్రయోజనం చేకూరింది. వివరాల్లోకి వెళితే.. రాష్ట్రంలోని గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శులకు సూపరింటెండెంట్లుగా పదోన్నతి కల్పించారు. 2018 కంటే ముందు ప్రమోషన్ పొందిన వారికి 10 శాతం కోటా కింద ఇప్పుడు సూపరింటెండెంట్లుగా అవకాశం ఇచ్చారు. రాష్ట్రంలోని రెండు మల్టీ జోన్ల పరిధిలో అర్హులైన 9 మందికి పదోన్నతి కల్పిస్తూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి (పీఆర్, ఆర్డీ) శాఖ డైరెక్టర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే, పంచాయతీరాజ్ శాఖలో పనిచేస్తున్న 130 మందికి పైగా సీనియర్ అసిస్టెంట్లకు ఒకేసారి సూపరింటెండెంట్లుగా ప్రమోషన్ కల్పించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సంబంధిత మంత్రులకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఇదిలా ఉండగా.. రాష్ట్రంలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్యదర్శులను వెంటనే క్రమబద్ధీకరించాలని పంచాయతీ సెక్రటరీ అసోసియేషన్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు పీఆర్, ఆర్డీ డైరెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించగా, ఆయన సానుకూలంగా స్పందించినట్లు అసోసియేషన్ నేతలు తెలిపారు.

# కేటీఆర్‌పై చట్ట ప్రకారమే చర్యలు..

### కక్ష సాధింపైతే ఎప్పుడో అరెస్ట్ చేసేవాళ్లం



**హైదరాబాద్ పెన్ పవర్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్?పై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందన్న బీఆర్ఎస్ వ్యాఖ్యలకు పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో కేటీఆర్‌పై చట్ట ప్రకారమే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కక్ష సాధింపైతే ఎప్పుడో అరెస్ట్ చేసేవాళ్లమని కౌంటర్ ఇచ్చారు. ఫార్ములా ఈ రేస్ కేసులో చట్ట ప్రకారమే ముందుకెళ్తామని పేర్కొన్నారు. పదేండ్లు రాష్ట్రాన్ని దోచుకున్నతిన్న వాళ్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించారన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి ఎవరి మీద కక్ష సాధించాలన్న ఆలోచన లేదని చెప్పారు. కాళేశ్వరం కేసును సీబీఐ అప్పగించి మూడు నెలలు కావస్తోందని..

-2 లో



# బీజేపీ, కాంగ్రెస్‌పై కవిత ఫైర్


- ఫార్ములా ఈ కేసులో కేటీఆర్‌పై చార్జిషీట్‌కు గవర్నర్ అనుమతి
- ఈ అంశంపై స్పందించిన ఎమ్మెల్సీ కవిత
- కేసులు పెట్టడం తప్ప బీజేపీకి మరో పనిలేదని విమర్శ
- సంక్షేమ పథకాలు అమలు చేయలేకే కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని మండిపాటు

**హైదరాబాద్ పెన్ పవర్:**ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను విచారించేందుకు ఏసీబీకి రాష్ట్ర గవర్నర్ అనుమతి ఇవ్వడంపై ఆయన సోదరి, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలపై ఆమె తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఇతరులపై కేసులు పెట్టడం తప్ప బీజేపీకి మరో పని లేదని ఆమె ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం

-2 లో

# నిందితుడికి ఉరిశిక్ష...


## సంచలన తీర్పు వెలువరించిన వికారాబాద్ జిల్లా కోర్టు



- 2019లో భార్య, ఇద్దరు పిల్లలను హత్యచేసిన ప్రవీణ్
- నేరం తీవ్రత, ఆధారాలను పరిశీలించి ఉరిశిక్ష విధించిన కోర్టు
- ఇనుప రాడ్డుతో భార్య, కుమార్తెను చంపి, కుమారుడిని గొంతు నులిమి చంపిన ప్రవీణ్

**హైదరాబాద్ పెన్ పవర్:**భార్య, పిల్లల హత్య కేసులో నిందితుడికి ఉరిశిక్ష విధిస్తూ తెలంగాణ రాష్ట్రం, వికారాబాద్ జిల్లా కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. 2019లో వికారాబాద్ జిల్లాకు చెందిన ప్రవీణ్ అనే వ్యక్తి తన భార్య, ఇద్దరు పిల్లలను హత్య చేశాడు. అనంతరం దానిని ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేశాడు. ఈ కేసు విచారణలో

-2లో



# కడియం శ్రీహరి, దానం నాగేందర్‌లకు స్పీకర్ ప్రసాద్ కుమార్ మరోసారి నోటీసులు

- తక్షణమే అఫిడవిట్ దాఖలు చేయాలని పేర్కొన్న స్పీకర్
- 8 మంది ఎమ్మెల్యేల పిటిషన్లపై పూర్తి కానున్న విచారణ
- ఈ నేపథ్యంలో ఇద్దరికి మరోసారి నోటీసులు జారీ చేసిన స్పీకర్

**హైదరాబాద్ పెన్ పవర్:**ఫిరాయింపు ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్‌లకు సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మరోసారి నోటీసులు జారీ చేశారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై వివరణ కోరుతూ ఆయన

-2 లో

## నిందితుడికి ఉరిశిక్ష... సంచలన తీర్పు వెలువరించిన వికారాబాద్ జిల్లా కోర్టు

- మొదటి పేజీ తరువాయి

నిందితుడిపై నేరం రుజువైంది. నేరం యొక్క తీవ్రత, ఆధారాలను పరిశీలించిన వికారాబాద్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి శ్రీనివాస్ రెడ్డి నిందితుడికి ఉరిశిక్ష విధించారు. వివాహేతర సంబంధం ఉందనే అనుమానంతో ప్రవీణ్ ఆరేళ్ల క్రితం ఈ హత్యలకు పాల్పడ్డాడు. మొదట భార్యతో గొడవపడ్డాడు. ఆ తర్వాత ఆమెను, ఐదేళ్ల కుమార్తెను ఇనుప రాడ్డుతో బలంగా కొట్టి హత్య చేశాడు. అనంతరం తొమ్మిదేళ్ల కుమారుడి గొంతు నులిమి చంపేశాడు. హత్య చేసిన తర్వాత తాను కూడా ఆత్మహత్య చేసుకోవాలనుకున్న ప్రవీణ్, ఆ తరువాత మనసు మార్చుకుని పోలీసులకు లొంగిపోయాడు.

## బీజేపీ, కాంగ్రెస్‌పై కవిత ఫైర్

- మొదటి పేజీ తరువాయి

సంక్షేమ పథకాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఈ వైఫల్యం కారణంగా బస్తీల్లో ప్రజల ముఖం చూసే ధైర్యం కూడా కాంగ్రెస్ నేతలకు లేదని విమర్శించారు. అందుకే ప్రజల దృష్టిని మరల్చేందుకు ప్రతిపక్ష నేతలపై కుట్రపూరితంగా కేసులు పెడుతున్నారని ఆమె మండిపడ్డారు. దేశంలో ప్రస్తుతం కుట్రపూరిత రాజకీయాలు నడుస్తున్నాయని, అందుకు తెలంగాణలోనే అనేక ఉదాహరణలు ఉన్నాయని కవిత అన్నారు. అయితే ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, దేశంలో చట్టం, న్యాయం ఉన్నాయని గుర్తుచేశారు. ఈ రాజకీయ కుట్రలను ప్రజలు తిప్పికొడతారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. తాము నంబర్ వన్ అయితే, మిగతా వాళ్లంతా 2, 3, 4 స్థానాల్లోనే ఉంటారని ఆమె వ్యాఖ్యానించారు.

## కేటీఆర్‌పై చట్ట ప్రకారమే చర్యలు..

- మొదటి పేజీ తరువాయి

మరీ కేంద్ర పరిధిలోని సీబీఐ కాళేశ్వరంపై ఎందుకు విచారణ చేపట్టడం లేదో కేంద్ర మంత్రి బండి సంజయ్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో కేటీఆర్ విచారణకు గవర్నర్ నుంచి అనుమతి లభించిన విషయం తెలిసిందే. ఈ కేసులో కేటీఆర్ ఏ1గా ఉన్నారు. ప్రజా ప్రతినిధిగా ఉన్నందు వల్ల కేటీఆర్‌పై చర్యలకు గవర్నర్ నుంచి అనుమతి కోరుతూ ఇటీవల ప్రభుత్వం లేఖ రాసిన సంగతి తెలిసిందే. ప్రభుత్వం రాసిన లేఖపై స్పందిస్తూ.. గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ విచారణకు గురువారం అనుమతి ఇచ్చారు. దీంతో.. త్వరలో ఈ కేసులో కేటీఆర్ ప్రాసిక్యూషన్ ఎదుర్కోనున్నారు. గవర్నర్ అనుమతి ఇవ్వడంతో ఈ కార్ రేస్ కేసులో కేటీఆర్‌పై త్వరలో ఏసీబీ చార్జిషీట్ నమోదు చేయనుంది. ఇప్పటికే ఈ కేసులో నాలుగు సార్లు ఏసీబీ విచారణకు కేటీఆర్ హాజరు కావడం గమనార్హం.

## కడియం శ్రీహరి, దానం నాగేందర్‌లకు స్పీకర్ ప్రసాద్ కుమార్ మరోసారి నోటీసులు

- మొదటి పేజీ తరువాయి

ఈ నోటీసులు జారీ చేశారు. తక్షణమే అఫిడవిట్ దాఖలు చేయాలని పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ గతంలో నోటీసులు జారీ చేయగా, సమాధానం ఇచ్చిన 8 మందిపై విచారణ కొనసాగుతోంది. దానం నాగేందర్, కడియం శ్రీహరి మాత్రం సమాధానం ఇచ్చేందుకు మరికొంత సమయం కావాలని కోరారు. ఈ రోజుతో 8 మంది ఎమ్మెల్యేలకు చెందిన పిటిషన్లపై విచారణ పూర్తి కానుంది. ఈ నేపథ్యంలో సభాపతి వారిద్దరికి మరోసారి నోటీసులు జారీ చేశారు. తక్షణమే అఫిడవిట్ దాఖలు చేయాలని అందులో పేర్కొన్నారు. విచారణ పూర్తయిన ఎమ్మెల్యేలకు సంబంధించి న్యాయ సలహాలు, సూచనలు తీసుకున్న తర్వాత సభాపతి నిర్ణయం ప్రకటించే అవకాశం ఉంది.

# రైతు గోస పట్టించుకోని ప్రభుత్వం

## నష్టపోయిన రైతులకు మీరు ప్రకటించిన 10 వేలు వెంటనే ఇవ్వాలి

### ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్



**జమ్మికుంట నవంబర్ 20: పెన్ పవర్:** పంటలు చేతికి వచ్చాయి కానీ కాంటాలు లేవు, మిల్లుల్లో రోజుల తరబడి ధాన్యం దింపుకోకుండా ఇబ్బంది పెడుతున్నారు. క్వింటాల్ కి 8 కేజీల తరుగు తీస్తున్నారు. ఆరుగాలం కష్టపడితే ఈ దోపిడీ ఎందీ అని రైతులు అడుగుతున్నారు. మీరు సన్న వడ్లకు ఐదువందల రూపాయల బోనస్ ఇస్తా అన్నారు.. ఇంకా అందరికీ అందలేదు ఈసారి అయినా ప్రతి రైతుకు అందించాలని కోరుతున్నాను. - రెండు లక్షల రుణమాఫీ కూడా ఇంకా పెండింగ్ లో ఉంది. - వర్షాలు పడి వరి మునిగింది, తుఫాను మట్టి పాలు చేసింది.. - నష్టపోయిన రైతులకు మీరు ప్రకటించిన 10 వేలు వెంటనే ఇవ్వాలనీ డిమాండ్ చేసారు. - పత్తి విషయంలో కూడా నాన్చకుండా కొనుగోళ్లు చేయాలి. - 7 క్వింటాల్ నిబంధన లేకుండా కొనుగోళ్లు చేయాలని కోరుతున్నాం. సీసీఐ కూడా వర్షం వల్ల నష్టపోయి ఉన్నారు కాబట్టి నిబంధనలు సడలించాలి. - ఫసల్ భీమా రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో చెల్లిస్తే రైతులకు ఇబ్బంది ఉండేది కాదన్నారు.

మెజారిటీ సీట్లు మావే :

ఉమ్మడి కరీంనగర్ జిల్లాల్లో అత్యధిక వార్డు మెంబర్స్, సర్పంచులను, ఎంపీటీసీ,ఎంపీపీ, జీపీటీసీలను గెలిపించుకుంటాం. - వీరంతా ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉంటారు. వారికి ఉన్నంత అవగాహన మాకు కూడా ఉండదు. - ఎమ్మెల్యేగా గెలవాలి అంటే వీరి పాత్ర కీలకం. - ఈ సారి స్థానిక సంస్థల ఎన్నికలకు ఎక్కువ ప్రాధాన్యత ఉంది. - రెండు మున్సిపాలిటీలలో కూడా బూత్ పటిష్టం చేసుకొని గెలిపించుకుంటాం. - 107 గ్రామ పంచాయితీలలో మెజారిటీ గెలిచే సత్తా మాకే ఉంది. - ఎమ్మెల్యే ఎన్నికల్లో ఎలా కష్టపడ్డానో ఇప్పుడు కూడా అంతే కష్టపడి గెలిపించుకుంటాం. - త్వరలోనే నాయకులు కార్యకర్తలందరితో స్ట్రాటజీ మీటింగ్ పెట్టుకుంటాం. - సర్పంచ్ లను గెలిపించుకొనే బాధ్యత నాది. నేను ఇక్కడికి వచ్చాక గత 20 ఏళ్లలో జెడ్పీటీసీ,ఎంపీపీ, మున్సిపల్ చైర్మన్ ఓడిపోయింది లేదు. 80 శాతం సర్పంచులు మావే. ప్రతి ఎన్నికలో భారీ మెజారిటీతో గెలిపించుకున్నామన్నారు.. హుజూరాబాద్ ప్రజలకు నా విజ్ఞప్తి మా వాళ్ళని గెలిపించి ఇవ్వండి. పనులు చేయించే జిమ్మేదార్ నాది అని హామీ ఇస్తున్న.- నేను ఎమ్మెల్యేగా గెలిచిన ఒక సవత్సరం తరువాత ఏడాదిగా ఏం చేశారు అని ధర్నా చేశారు.. - మరి ఇప్పుడు గెలిచి రెండేళ్లు అవుతుంది ఏం చేశారు.. మీ ముఖం ఎక్కడ పెట్టుకుంటారు అని అడుగుతున్న. - ప్రజలు చీకట్లో ఉండి పోయినం బిడ్డ అని ఏడుస్తున్నారు. అయిపోయింది ఏదో అయిపోయింది అప్పుడప్పుడు రా బిడ్డ అని అడుగుతున్నారు. నువ్వు రాకపోతే వెలుగు లేదని ప్రజలంటున్నారు. - నేను మీడియాను, సోషల్ మీడియాను నమ్ముకున్న వాణ్ణి కాదు. - ప్రజలను, ధర్మాన్ని, పనిని నమ్ముకున్న వాణ్ణి. - 25 ఏళ్లు ఇలానే బ్రతికిన. ఉన్నదాన్నే చెప్పుకునే తెలివి లేని వాళ్ళం. నన్ను 25 ఏళ్లు గుండెల్లో పెట్టుకున్న గడ్డ హుజూరాబాద్. ఈ ప్రజలను ఎలా మర్చిపోతా.- తట్టెడు మట్టి తీయలేదు అన్నారు కదా.. మీరు వంద స్పీడ్ తిరుగుతున్న 4 లైన్ల రోడ్లు ఎవరు వేశారు? - కంటిరెప్పపాటు కరెంటు పోకుండా ఉండే సబ్ స్టేషన్లు ఎవరు కట్టించారు, - ఎప్పుడు జలకళ ఉండేలా చెక్ డామ్ లు నిర్మించింది ఎవరు, - కమలాపూర్లో ఎడ్యుకేషన్ హబ్ తయారు చేసింది ఎవరు.. - ఇవన్నీ మా ప్రజలకు తెలుసు. - దొంగముఖాలకు అర్థం కావు.. అబద్దాలు నమ్ముకొని బ్రతికే వారు.. వారికి ప్రజలే బుద్ధి చెప్తారు.

# ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య 100వ జన్మదినం

### శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్ నవంబర్ 20: పెన్ పవర్:** ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య 100వ జన్మదినం సందర్భం గా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. విద్యానగర్‌లోని చుక్కారామయ్య నివాసానికి వెళ్ళిన కేటీఆర్.. శాలువాతో సత్కరించారు. విద్యా ప్రదాత, తెలంగాణ పోరాటంలో, రాజకీయాల్లో దిక్సూచి గా తనదైన పాత్ర పోషించిన ఆయన 100వ జన్మదిన వేడుకలు జరుపుకోవడం మనందరికి ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థుల భవితను తీర్చిదిద్దిన వ్యక్తి రామయ్య అన్నారు. ఐఐటీ అనగానే గుర్తుకొచ్చే తొలి పేరు, విద్య అంటే గుర్తుకొచ్చే మార్గదర్శి, సేవ అంటే గుర్తుకొచ్చే స్ఫూర్తి అంతా చుక్కా రామయ్యదే అని పేర్కొన్నారు .వేలాదిమంది విద్యార్థులను ఐఐటీ వంటి ఉన్నత విద్యా సంస్థలకు పంపి దేశానికి అద్భుతమైన సేవ చేసిన గొప్ప విద్యావేత్త అన్నారు. విద్యారంగానికి ఆయన చేసిన సేవలు అపారమైనవని, ఉన్నతమైన విద్యను గ్రామీణ విద్యార్థులకు చేరవేసిన గొప్ప కృషికి ఆయన నిలువెత్తు సాక్ష్యమని ప్రశంసించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఐఐటీ పూర్తి చేసి ప్రపంచ దేశాల్లో స్థిరపడడానికి కారణం చుక్క రామయ్య అని కొనియాడారు. ఆయన ఆరోగ్యంగా, సుదీర్ఘకాలం జీవించాలని ఆకాంక్షించారు. కేటీఆర్‌తో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి , కాలేరు వెంకటేష్, ముఠాగోపాల్ చుక్కా రామయ్యకు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీద రాజకీయ కక్ష సాధింపు

**హైదరాబాద్: పెన్ పవర్:** స్థానిక సంస్థల ఎన్నికల వేళ రేవంత్ రెడ్డి మరో చిల్లర డ్రామాకు ప్రయత్నిస్తున్నాడు ఇది ప్రజలు గమనిస్తున్నారు. కేటీఆర్‌పై ఏసీబీ విచారణకు గవర్నర్ అనుమతి ఇవ్వడంపై స్పందించిన హరీష్ రావు.

రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి రేవంత్ రెడ్డి ప్రశ్నించే గొంతులను నొక్కే ప్రయత్నం చేస్తున్నాడు. ఫార్ములా ఈ రేస్ పూర్తి పారదర్శకతతో జరిగింది దీనిపై కేసు పెట్టి కాంగ్రెస్ సర్కార్ రెండేళ్లుగా కోడిగుడ్డు పై ఈకలు పీకుతుంది.

హైదరాబాద్ బ్రాండ్ ఇమేజిని పెంచిన కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి పెట్టుకున్నాడు.

కేటీఆర్‌కు బీఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుంది రేవంత్ రెడ్డి దుర్మార్గ వైఖరిని న్యాయపరంగా ఎదుర్కొంటాం హరీష్ రావు అన్నారు.



# మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో..! ప్రపంచ బాలల హక్కుల దినోత్సవం..

- ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు సరిత..
- పిల్లల రక్షణ, సమానత్వం, విద్య హక్కులు కాపాడాలని సూచించారు..
- జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్‌బాడీస్) రాధికా గుప్త పాల్గొన్నారు..


బాలల హక్కుల కమిషన్ సభ్యురాలికి పూలమొక్క అందిస్తున్న అడిషనల్ కలెక్టర్ రాధికాగుప్తా..


జ్యోతి ప్రజ్వలన గావిస్తున్న మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, నవంబర్ 20:** మేడ్చల్– మల్కాజిగిరి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాలను ప్రజావాణి ఆవరణలో ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తాతో కలిసి ముఖ్య అతిథిగా రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు సరిత పాల్గొన్నారు.. సరిత మాట్లాడుతూ, ప్రతి చిన్నారి గౌరవంతో జీవించే హక్కు, విద్యను పొందే హక్కు, రక్షణ పొందే హక్కు సహజసిద్ధమైనవని. పిల్లలకు సురక్షిత వాతావరణం, సమానత్వం, ఆత్మవిశ్వాసం కల్పించడం మన బాధ్యత అని పేర్కొన్నారు. పిల్లల భాగస్వామ్యం తోనే పలు కార్యక్రమాలు నిర్వహించాలని ఆమె సూచించారు.. మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ, ప్రతి చిన్నారి ఆనందంగా, ఆత్మవిశ్వాసంతో ఎదగాలంటే సమాజంలో సరైన వాతావరణాన్ని కల్పించాలని అన్నారు.. బాలల హక్కుల రక్షణలో అవగాహన అత్యంత కీలకమని అన్నారు. పిల్లల అభివృద్ధి కోసం సమానత్వం, భద్రత, సహకారం అవసరమని ఆమె స్పష్టం చేశారు.. పిల్లలందరికీ విద్య అందించాల్సిన బాధ్యత కుటుంబం నుండి ప్రభుత్వం వరకూ ప్రతిఒక్కరి బాధ్యత అంటూ సిడబ్ల్యుసి చైర్‌పర్సన్ రాజారెడ్డి అన్నారు... మన హక్కుల కోసం మనం పోరాడినట్లే, పిల్లల హక్కుల కోసం కూడా అండగా నిలబడాలని ఆయన అన్నారు.. అనంతరం జిల్లా సంక్షేమశాఖ అధికారి శారద మాట్లాడుతూ, బాలల హక్కుల ఉల్లంఘన గమనించిన వెంటనే 1098 చైల్డ్‌లైన్ టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పిల్లలు పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యవంతంగా ఉండాలి. విద్యతోనే వారు ఇష్టమైన లక్ష్యాలను చేరుకోగలరని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ, జిల్లా విద్యాశాఖ అధికారులు, డిపిఆర్ఓ మేడ్చల్ – మల్కాజిగిరి, బాలల సంక్షేమ కమిటీ సభ్యులు అర్చన, నాగ జయశ్రీ, రామ్మోహన్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఇంతియాజ్ రహీం, జిల్లా బాలల సంరక్షణ విభాగ సిబ్బంది, నిర్వాహకులు, పిల్లలు పాల్గొన్నారు.. అధికారులు మాట్లాడుతూ బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా జిల్లాలో అవగాహన కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు, సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగనున్నాయని తెలిపారు.





# నేటి బాలల హక్కులే..! రేపటి మానవ హక్కులకు పునాది..

- ప్రపంచ మానవ హక్కుల సంస్థ జాతీయ డైరెక్టర్ మధుబాబు చికిలే అన్నారు..
- ప్రపంచ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన..
- ప్రతి చిన్నారి సురక్షితంగా, గౌరవంతో, సమానత్వంతో ఎదగడమే లక్ష్యం..
- బాలల హక్కుల పరిరక్షణ అత్యంత ముఖ్యంగా పరిగణలోకి తీసుకోవాలి..


విద్యార్థుల అవగాహన కార్యక్రమంలో మధుబాబు చికిలే..

**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, నవంబర్ 20** ప్రపంచ బాలల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సుభాష్ నగర్ డివిజన్‌లోని సూరారం కాలనీలో ఓ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ప్రపంచ మానవహక్కుల సంస్థ జాతీయ డైరెక్టర్ మధుబాబు చికిలే ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాలల హక్కులు మానవ హక్కులకు పునాది అంటూ పేర్కొన్నారు.. ప్రతి చిన్నారి సురక్షితంగా, గౌరవంతో, సమానత్వంతో ఎదగడం కోసం హక్కుల పరిరక్షణ అత్యంత ముఖ్యమైందని అన్నారు.. 1989 నవంబర్ 20న అమెరికాలోని న్యూయార్క్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి సాధారణ సభలో బాలల హక్కుల కన్వెన్షన్ ఆమోదించబడిందని తెలిపారు.. ప్రపంచ వ్యాప్తంగా ఈ దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబర్ 20న జరుగుతుందని, దీని ద్వారా చిన్నారుల హక్కుల పరిరక్షణపై అవగాహన పెంపొందించడం ప్రధాన ఉద్దేశ్యమని మధుబాబు వివరించారు.. ఆయన బాలల హక్కులపై నాలుగు కీలక అంశాలను విద్యార్థులకు వివరించారు.. జీవించే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, భాగస్వామ్యం హక్కు, రక్షణ హక్కు.. అదేవిధంగా భారత రాజ్యాంగంలోని అనుబంధ 21ఎ %-% ఉచిత మరియు తప్పనిసరి విద్యా హక్కు, అలాగే బాలలపై దాడులు, దుర్వినియోగం, వేధింపులను అరికట్టేందుకు అమల్లో ఉన్న పోక్సో చట్టం 2012 గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.. మాదక ద్రవ్యాలు, అసాంఘిక కార్యక్రమాలు, చెడు అలవాట్లకు దూరంగా ఉండి, మంచి విద్యతో సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని విద్యార్థులను ప్రోత్సహించారు. బాలల హక్కుల పరిరక్షణలో కుటుంబం, పాఠశాల, సమాజం, అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రపంచ బాలల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో వివిధ అవగాహన కార్యక్రమాలు, వ్యాసరచన, పోస్టర్ ప్రదర్శనలు కూడా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

# ప్రజల హక్కుల కోసం పోరాడేది కమ్యూనిస్టు పార్టీనే: పశ్య పద్మ..

## కుత్బుల్లాపూర్ చేరుకున్న కమ్యూనిస్టు పార్టీ బస్సు ప్రచార జాత..





**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, నవంబర్ 20:** భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న బస్సు ప్రచార జాతా గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జగద్గిరిగుట్ట, గిరినగర్, షాపూర్ నగర్ ప్రాంతాలకు చేరుకుంది.. ఈ సందర్భంగా మండల సిపిఐ నాయకత్వంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి జాతాకు ఘన స్వాగతం పలికింది.. జనసమావేశంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ, మాట్లాడుతూ, కమ్యూనిస్టు పార్టీ ప్రజా పోరాటాలపై శతాబ్ద చరిత్రను గుర్తుచేశారు. సాయుధ పోరాటం ద్వారా 3,000 గ్రామాల విముక్తి, 10 లక్షల ఎకరాల భూములను పేదలకు పంచడం వంటి చారిత్రాత్మక విజయాలు కమ్యూనిస్టు పార్టీకే సాధ్యమయ్యాయని తెలిపారు. మేడ్చల్ జిల్లాలో పేదలకు 60 గజాల ఇండ్ల స్థలాలు, భూముల పంపిణీలో సిపిఐ కీలక పాత్ర వహించిన విషయాన్ని ఆమె ప్రత్యేకంగా ప్రస్తావించారు. అధికారంలో లేకున్నా ప్రజల కోసం నిత్యం పోరాడేది సిపిఐ పార్టీనే అంటూ ప్రసంగించారు.. ప్రజా సమస్యల పరిష్కారంలో పార్టీ 100 సంవత్సరాలుగా ముందుంటూ ప్రజల గుండెల్లో స్థానం సంపాదించిందని పశ్య పద్మ పేర్కొన్నారు.. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ జాతీయ సమితి సభ్యుడు ఎం.డి. యూసుఫ్, కుత్బుల్లాపూర్ పరిధిలో గుబురు గుట్ట, గిరినగర్, మగ్దమ్ నగర్, భగత్ సింగ్ నగర్, లెనిన్ నగర్ వంటి అనేక కాలనీల ఏర్పాటుకు సిపిఐ స్థానిక నాయకత్వమే కారణమని అన్నారు.. దుండిగల్ మండలంలో 600 ఎకరాలను రైతులకు పంచడం, పేదల కోసం నిరంతర పోరాటం చేయడం సిపిఐ



ప్రత్యేకతగా పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మెడికల్ కాలేజ్, ఆర్టీసీ బస్ డిపో, బస్తీ దవాఖానల కోసం కూడా పార్టీ శక్తివంచన లేకుండా కృషి చేస్తోందని సగర్వంగా తెలిపారు.. రాబోయే రోజుల్లో ప్రజలు సిపిఐని మరింతగా ఆదరించాలని కోరుతున్నామని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శి అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, నేతలు హరినాథ్ రావు, శ్రీనివాస్, యేసు రత్నం, ప్రవీణ్, హైమావతి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. జాతాకు సిపిఎం మండల కార్యదర్శి కే లక్ష్మణ్ నేతృత్వంలో సిపిఎం%-%సిఐటి నాయకులు స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు.



# ఆశా కార్యకర్తలకు యూనిఫాం చీరల పంపిణీ..

## గ్రామీణ - పట్టణ ఆరోగ్య సేవల్లో ఆశాల పాత్ర కీలకం:డిఎంహెచ్ఓ డా.ఉమాగౌరి..





ఆశవర్కర్‌లకు ప్రభుత్వం అందిస్తున్న యూనిఫాం చీరలు అందిస్తున్న డాక్టర్ ఉమాగౌరి..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, నవంబర్ 20:**మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో, జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న, ఆశా కార్యకర్తలకు ప్రభుత్వం పంపిణీ చేసిన యూనిఫాం చీరలను అందజేశారు.. ప్రతి ఆశా కార్యకర్తకు రెండు చీరలు ఇవ్వడం జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అథితిగా హాజరైన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి(డిఎంహెచ్ఓ) డాక్టర్ ఉమాగౌరి చేతుల మీదుగా చీరలను అందజేశారు.. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను చివరి వ్యక్తి వరకు చేరవేయడంలో ఆశా కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని ఉమాగౌరి కొనియాడారు.. తల్లీ%-%శిశు ఆరోగ్యం, టీకాలు, పోషణ, సంక్రమణ వ్యాధుల నియంత్రణ వంటి రంగాల్లో వారు అందిస్తున్న సేవలు అభినందనీయమని ఆమె పేర్కొన్నారు.. ఆశా కార్యకర్తల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతి సంవత్సరంలా ఈ ఏడాది కూడా చీరల పంపిణీ చేపట్టిందని తెలిపారు..

కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారులు, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ (ఎన్‌హెచ్ఎం) జిల్లా పబ్లిక్ హెల్త్ నోడల్ ఆఫీసర్, ఇతర అధికారులు పాల్గొన్నారు..

# యథేచ్ఛగా ట్రాక్టర్లతో ఇసుక అక్రమ రవాణా

**భద్రాద్రి కొత్తగూడెం పెన్ పవర్:** భద్రాచలం కూనవరం రోడ్డు లో గల గోదావరి నది నుంచి కొంత మంది వ్యక్తులు సిండికేట్ గా ఏర్పడ్డారు. ప్రతిరోజూ అర్ధరాత్రి 2 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు యథేచ్ఛగా,అనుమతులు ఇచ్చారా అనే చందంగాసుమారుగా 20 ట్రాక్టర్లు పెట్టీ ప్రతిరోజూ భద్రాచలం లో ఇసుక అక్రమ రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. భద్రాచలంలో ఈ ఇసుక అక్రమ రవాణా పై ఎన్నిసార్లు సోషల్ మీడియాలో వచ్చినా సంబంధితఅధికారులకు సమాచారం ఇచ్చినా,స్పందించక పోవడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఇదే అదనుగా భావించిన అక్రమ ఇసుక సిండికేట్ వ్యాపారులు మేమే రాజులం మేమే మంత్రులం మాదిరిగా గోదావరినది నుండి ప్రకృతి సంపద అయిన ఇసుకను వారి ఇష్టానుసారంగా %జీజదీ% మిషన్ పెట్టీ గోదారమ్మ నడి బొడ్డులో ఎక్కడ పడితే అక్కడ పెద్ద పెద్ద గోతులు తీస్తూ ఇసుకను భద్రాచలం లో అధిక రేట్లకుఅమ్ముకుంటూ,డంపింగ్ చేస్తూ యథేచ్ఛగా సొమ్ము చేసుకుంటున్నారు.ఇంత అక్రమ దందా అర్ధరాత్రి నుండి తెల్లవారు వరకు నడుస్తున్నా సంబంధిత రెవెన్యూ,మైనింగ్ అధికారులు,మరియు భూగర్భ గనుల శాఖమరియు ఇరిగేషన్ అధికారులు మాకేమి కనబడదు సంబంధం లేనట్టు గా నిమ్మకు నీరెత్తినట్టు గా వ్యవహరించడం పై స్థానికులు వీరికి ఏమైనా ముడుపులు అందయామోనని చర్చించుకుంటున్నారు.గత నెల రోజులుగా ఈ అక్రమ ఇసుక రవాణా వ్యాపారం నడుస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఇప్పటికయినా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ ఇసుక వ్యాపారానికిఅడ్డుకట్ట వేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# అంగన్వాడి సెంటర్ లో ఫుడ్ పాయిజన్

**హైదరాబాద్ పెన్ పవర్:**పాములపాడు మండలం మిట్టకందాల గ్రామంలో దారుణం అంగన్వాడి సెంటర్లో ఫుట్ పాయిజన్ తో ఎనిమిది మంది చిన్నారులు అస్వస్థతకు గురయ్యారు. అంగన్వాడి సెంటర్లో పాలు, గుడ్డు తినడంతో బుధవారంసాయంత్రం నుండి పిల్లలకి వాంతులు, విరేచనాలు అయ్యాయి. ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి 4 చిన్నారులు , మరో ప్రైవేట్ ఆస్పత్రిలో మరో 4 చిన్నారుల కు చికిత్స అందించారు. నలుగురు చిన్నారుల పరిస్థితి విషమం గా వుందని సమాచారం. ...

# టెక్మాల్ ఎస్సై అరెస్టు స్పందించిన డీజీపీ

**హైదరాబాద్ పెన్ పవర్:** డబ్బులకోసం దుర్మార్గాలకు పాల్పడి ప్రజలను హింస పెట్టిన టెక్మాల్ ఎస్సై అరెస్టుపై తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి స్పందించారు. అవినీతిపరులైన ఎస్సైపై శీఘ్రంగా చర్యలు చేపట్టినందుకు.. అరెస్ట్ చేసినందుకు అభినందిస్తున్నానని పేర్కొన్నారు. ఎస్సైని అవినీతి కేసులో అరెస్ట్ చేసి చర్యలు తీసుకున్న వైనంపై ప్రజలనుండి వస్తున్న స్పందనను పోలీస్ శాఖలోని ఉద్యోగులు పైస్థాయి అధికారులు కూడా అర్థం చేసుకోవాలని.. మననుండి పారదర్శకతతో జవాబుదారీతనంతో కూడిన పనితనాన్ని ప్రజలు కోరుకుంటున్నట్లుగా వారి స్పందన తెలియచేస్తోందని అన్నారు.. అవినీతిని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని డీజీపీ స్పష్టం చేసారు.

## ఆర్టీసీ బస్సుకు తప్పిన పెను ప్రమాదం

**హైదరాబాద్ పెన్ పవర్:**మంగళగిరి పరిధి జాతీయ రహదారిపై గురువారం ఆర్టీసీ బస్సుకు తృటిలో ప్రమాదం తప్పింది. బాపట్ల నుంచి విజయవాడకి ప్రయాణికులతో వస్తున్న సూపర్ లగ్జరీ బస్సు స్టీరింగ్ కంట్రోల్ అవకపోవడంతో డీజీపీకార్యాలయం సమీపంలో హైవే పై అదుపు తప్పి డివైడర్ నుంచి కిందకు దిగింది. ఆ సమయంలో బస్సులో 11 మంది ప్రయాణికులు ఉన్నారు. కాగా ఎవరికి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## సమాచారం అడిగితే నిర్లక్ష్యం చూపుతున్న మేనేజర్లు

**త్వరలోనే కమిషనర్ను కలిసి ఫిర్యాదు చేయనున్న బాధితులు...**

**భద్రాద్రి కొత్తగూడెం: పెన్ పవర్:**మణుగూరు ఏరియాలో సింగరేణి ఓబి కాంట్రాక్ట్ పనులను చేపట్టిన పలు ఓబీ కంపెనీలలో అధికారులు, మేనేజర్లు సమాచార హక్కు చట్టానికి తూట్లు పొడుస్తున్నారు. సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న ఆర్టిఏ
కార్యకర్తలకు సుక్కలు చూపిస్తున్నారు. కంపెనీల చుట్టూ రోజుల తరబడి తిప్పించుకొని తీరా సమాచారం లేదంటూ సమాధానం దాటవేస్తున్నారు. ఇదేమని ప్రశ్నించిన వారిపై మా వద్ద సమాచారం లేదు. సింగరేణి అధికారులని అడుక్కోండి అంటూ రుబాబు ప్రదర్శిస్తున్నారు. ప్రజలకు పారదర్శక సేవనందించేందుకు ప్రభుత్వాలు సమాచార హక్కు చట్టాన్ని తీసుకొని వస్తే అందుకు విరుద్ధంగా ఏరియాలోని ఓబీ కంపెనీల మేనేజర్లు వ్యవహార శైలి భిన్నంగా ఉంది. ఓబి కంపెనీల మేనేజర్ల ప్రవర్తన తో సమాచార హక్కు చట్టం దరఖాస్తు చేసిన వారికి నిర్లక్ష్యపు సమాధానాలు ఎదురవుతున్నాయి. దీంతో పలువురు దరఖాస్తుదారులు ఓబి కంపెనీల మేనేజర్లను నిలదీయగా మా వద్ద సంస్థ సమాచారం ఉండదని, సింగరేణి అధికారులకు మాకు సంబంధం లేదంటూ
మేం కొత్తగా వచ్చాం, సమాచారం ఇవ్వ మంటూ చెప్పటంతో దరఖాస్తుదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# ఆటో డ్రైవర్లను కడుపులో పెట్టుకొని సాదుకుంటా

## ఫౌండేషన్ ద్వారా ఆటో డ్రైవర్ల కుటుంబాలకు చేయూత

**హైదరాబాద్ పెన్ పవర్:**స్థానిక రామగుండం కార్పొరేషన్ పరిధిలోని సీతా నగర్ లో నివాసం ఉంటున్న అస్లాం తన ఇంటి ముందున్న ఆటో ప్రమాదవశాత్తు అగ్ని తో దగ్ధం చేయడంతో జీవనోపాధిని కోల్పోయిన అస్లాం వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు హరీష్ రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాలహరీష్ రెడ్డి 10000 ఆటో డ్రైవర్ అస్లాం వారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది.... అనంతరం వారు మాట్లాడుతూ.....రామగుండం నియోజకవర్గం పరిధిలోని ఆటో డ్రైవర్లకు ఆపదలు వస్తే కడుపులో పెట్టి కాపాడుకుంటా అంటున్నారు అంటున్నారు రెండు రోజుల క్రితం కోల్పోయిన అస్లాం బాధతో విలపిస్తూ ఇంటి వద్ద ఉండగా అతని స్నేహితుడువాళ్ళ హరీష్ రెడ్డికి తెలియపరచగా హరీష్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని వారి బాగోగులు తెలుసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్ల కుటుంబాలనుఆదుకోవడం కోసం నెలకు 12,000 ఇచ్చి వారికి తోచిన విధంగాఆదుకుంటామని హామీ ఇచ్చి రెండేళ్లు గడిచినప్పటికీ కూడా ఆ హామీని ఎంతవరకు నెరవేర్చకపోవడంతో చాలామంది ఆటో గిరాకీ లేక ఇబ్బందులు పడుతూ కుటుంబాలను పోషించలేని పరిస్థితి ఏర్పడుతుందని ఈ నేపథ్యంలో అస్లాం తన జీవనోపాధిగా ఉన్న ఆటో దగ్ధం కావడంతో నిస్సహాయ స్థితిలో ఉండగా అతనిపరిస్థితిని తెలుసుకొని వ్యాల హరీష్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసి తోచిన విధంగా ఆదుకోవడం జరిగింది అలాగే ఈ ఫౌండేషన్ ఏర్పాటు చేసినప్పుడు ఈ కార్పొరేషన్ పరిధిలో ఉండే ఆటో డ్రైవర్లకు ఎలాంటి ఆపదలు వచ్చినా హాని జరిగినా అకాల మరణం పొందిన హరీష్ రెడ్డి ఫౌండేషన్ నుండి 10000 ఆర్థిక సాయం చేస్తానని ఆనాడు మాట ఇవ్వడం జరిగింది ఇప్పటివరకు దాదాపు పది మంది వరకు ఈ ఫౌండేషన్ ద్వారా మనం తోచిన విధంగా పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేసే ఆదుకుంటున్నానని దీన్ని ఆటో డ్రైవర్ అందరు కూడా సహృదయంతో స్వీకరించిన ందుకు వారి కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ పాలకులు మర్చిపోయిన ఈ ప్రాంతంలో ఉండే ఆటో డ్రైవర్లకు ఎలాంటి ఆపదలు వచ్చినా ఇబ్బంది ఆర్థిక ఇబ్బందులు ఏర్పడ్డ వారిని నాకు తోచిన విధంగా నా ఫౌండేషన్ ద్వారా కడుపులో పెట్టి కాపాడుకుంటానని వారి హరీష్ రెడ్డి తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎండి జాహిద్ పాషా, పోలాడి శ్రీనివాసరావు, మెరుగు చంద్రమౌళి, కృష్ణ స్వామి, బూరుగు వంశీకృష్ణ, నడిపెల్లి సాయి, బోట్ల పోషం, ఆటో యూనియన్ నాయకులు కడారి శ్రీహరి, అనూ భయ్, ఎలకపల్లి అంజయ్య, మధు, బండి రాజు, మైనార్టీ నాయకులు ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

# సాంప్రదాయాలు, విలువలను కాపాడినప్పుడే కుటుంబాలు బాగుంటాయి

- వయో వృద్ధులను గౌరవించాలి
- ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్



**జయశంకర్ భూపాలపల్లి.నవంబర్ 20 ఎన్ పవర్:**కుటుంబ పెద్దలు ఎలా తీర్చిదిద్దితే ఆయా కుటుం బాల్లోని మనుషులు అలా తయారవుతారని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్ అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సబ్ కోర్టు ప్రాంగణంలో గురువారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. వయోవృద్ధుల సంరక్షణ చట్టం, వారి సంక్షేమంఅనే అంశం మీద జరిగిన ఈ కార్యక్రమంలో జడ్జి గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తల్లిదండ్రులను వేధించేవారికి ఆస్తులపై హక్కు ఉండదని జడ్జి పేర్కొన్నారు. జడ్జి మాట్లాడుతూ.. సంప్రదాయ బద్ధంగా, విలువలతో జీవించి ముందు తరాలవారికి నేర్పించినప్పుడే కుటుంబాలు బాగుంటాయని అన్నారు. పెద్దలను గౌరవించే సంస్కృతి పెరుగుతుందని తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన పథకాలు వారికి చెందేవిధంగా కృషి చేయాలనీ జిల్లా సంక్షేమ అధికారికి, సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ అధికారికి సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ పుప్పాల శ్రీనివాస్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే.అక్షయ, జిల్లా న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది, వయోవృద్ధుల సంక్షేమ సంగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోట్లాది అక్రమ నగదు గుర్తింపు

**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ 'పిస్తా హౌస్' యజమానింట్లో కోట్ల కొలదీ నగదు ఐటీ అధికారుల తనిఖీలో గుర్తించారు. పన్నుల ఎగవేత ఆరోపణలతో ఏకకాలంలో సోదాలు జరిగిన విష్యం తెలిసిందే. పిస్తాహౌస్ యజమాని నివాసంలో రూ. 5 కోట్ల నగదు గుర్తించారు. నిన్న ఉదయం నుంచి దాదాపు 35 బృందాలు నగరంలోని 30కి పైగా ప్రాంతాల్లో ఈ సోదాలు నిర్వహించాయి. హెూటళ్లలో జరిపిన తనిఖీల్లో వ్యాపార లావాదేవీలకు సంబంధించిన కీలక పత్రాలతో పాటు, పెద్ద సంఖ్యలో హార్డిస్కును అధికారులు సీజ్ చేశారు. ముఖ్యంగా ఆన్లైన్ ఫుడ్ డెలివరీ యాప్ల ద్వారా వచ్చే ఆర్డర్లకు, సంస్థ చూపిస్తున్న లెక్కలకు మధ్య భారీ తేడాలు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఈ మూడు హెూటళ్లలోనూ ఆన్లైన్ ఆర్డర్లకు సంబంధించిన సరైన వివరాలు లేకపోవడాన్ని అధికారులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. స్వాధీనం చేసుకున్న హార్డిస్కులలోని సమాచారం ఈ కేసు దర్యాప్తులో కీలకం కానుందని, పూర్తి విశ్లేషణ తర్వాత పన్ను ఎగవేత ఏ స్థాయిలో జరిగిందనే దానిపై స్పష్టత వస్తుందని ఐటీ వర్గాలు భావిస్తున్నాయి.

# సౌదీ ప్రమాద బాధిత కుటుంబాలను పరామర్శించిన కేటీఆర్

**హైదరాబాద్ పెన్ పవర్:**సౌదీ అరేబియాలో ఇటీవల జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో ముషీరాబాద్ ప్రాంతానికి చెందిన యాత్రికులు దుర్మరణం పాలైన సందర్భంలో, వారి కుటుంబాలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం పరామర్శించారు. మృతుల కుటుంబాలను ఓదార్చి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, ముఠా గోపాల్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రి మహమ్మద్ అలీ, బీఆర్ఎస్ నాయకులు ముఠా జై సింహ, కిషోర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడిన అనంతరం కేటీఆర్ గారు మీడియాతో మాట్లాడుతూ ఈ దురదృష్టకర సంఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసి, మృతుల ఆత్మలకు శాంతి కలగాలని ప్రార్థించారు. మృతదేహాల తరలింపు లేదా ఇతర అవసరమైన కార్యక్రమాల కోసం విదేశాంగ అధికారులతో స్వయంగా మాట్లాడతాం. మరణించిన వారి పట్ల పూర్తి శ్రద్ధ తీసుకోవడానికి బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రత్యేక బృందాన్ని ఇప్పటికే సౌదీ అరేబియాకు పంపాము. మృతుల కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు పార్టీ పూర్తిగా సిద్ధంగా ఉందని అన్నారు.



# ప్రభుత్వ ఉద్యోగులపై దాడులు చేస్తే తాట తీస్తాం



**హైదరాబాద్ పెన్ పవర్:**
విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై జరుగుతున్న దాడులను సీపీ సజ్జనార్ ఖండించారు. తెలంగాణలో విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై ఎవరికైనా దాడులు చేయడం, బెదిరింపులకు దిగడం లేదా వారి విధులకు ఆటంకం కలిగించడం తీవ్రమైన నేరమని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరికలు జారీ చేశారు. ఇటీవలి ఘటనలను దృష్టిలో ఉంచుకొని, చట్టం ముందు అందరూ సమానులని, ప్రభుత్వ యంత్రాంగం పనిచేయడాన్ని అడ్డుకునే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. పోలీస్ అధికారులు, ఉపాధ్యాయులు, ఆర్టీసీ సిబ్బంది సహా ఏ ప్రభుత్వ ఉద్యోగి విధులు నిర్వహిస్తున్నప్పుడు వారిని అడ్డుకోవడం, మాటల బెదిరింపులకు దిగడం, దాడి చేయడం వంటి చర్యలు తీవ్రమైన నేరాలని.. ఈ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే వారిపై భారత న్యాయ సంహిత (%దీచీ%)లోని 221, 132, 121(1) సెక్షన్ల కింద వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. అవసరమైతే హిస్టరీ షీట్లు కూడా తెరుస్తాం అని ఆయన ఎక్స్ వేదికగా వార్నింగ్ ఇచ్చారు. ఒక్కసారి అయినా ఇలాంటి కేసు నమోదైతే అది వ్యక్తి భవిష్యత్తుపై తీవ్రమైన ప్రభావం చూపుతుందని ఆయన హెచ్చరించారు. "ఒక కేసు జీవితాన్నే మార్చేస్తుంది. పాస్‌పోర్ట్ జారీకి సమస్యలు వస్తాయి, ప్రభుత్వ ఉద్యోగాలకు అవకాశాలు తగ్గిపోతాయి, జీవితాంతం ప్రతికూల ప్రభావాల్ని ఎదుర్కోవాల్సి వస్తుంది. క్షణికావేశంలో చేసే ఒక తప్పు.. భవిష్యత్ మొత్తాన్ని అంధకారంలోకి నెట్టేస్తుంది" అని సజ్జనార్ తీవ్రంగా హెచ్చరించారు. ప్రభుత్వ అధికారుల భద్రత, గౌరవం, వారి విధులకు రక్షణ కల్పించడం పోలీసుల బాధ్యత అని సీపీ చెప్పారు. ప్రజలు వివాదాలను చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలని, అధికారుల విధులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆటంకం కలిగించవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

## వైవీ సుబ్బారెడ్డి నివాసానికి చేరుకున్న సిట్ బృందం

**హైదరాబాద్ పెన్ పవర్:**జూబ్లీహిల్స్ లోని వైవీ సుబ్బారెడ్డి నివాసానికి సిట్ అధికారుల బృందం చేరుకుంది. టీటీడీ కల్తీ నెయ్యి కేసులో విచారించునుంది. ఇప్పటికే ఈ కేసులో వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్న లతో పాటు టీటీడీ మాజీ ఈవో,పలువురు అధికారులను విచారించింది. వారి స్టేట్మెంట్ల ఆధారంగా వైవీ సుబ్బారెడ్డి ని విచారించనుంది. స్టేట్మెంట్స్, తో పాటు పలు డాక్యుమెంట్స్ సిట్ అధకారులు తీసుకువచ్చారు. వాటిని ముందుంచి వైవీ సుబ్బారెడ్డి ని సిట్ అధికారులు విచారించారు.

## తెలుగులో మాట్లాడండి... కలెక్టర్లకు సీఎం సూచన

**హైదరాబాద్, నవంబర్ 20 పెన్ పవర్: హైదరాబాద్ పెన్ పవర్:**జరుగుతుండగా ఒక కలెక్టర్ ఆంగ్లంలో వివరాలు తెలియజేస్తుండగా, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుగులో మాట్లాడాలని సూచించారు. మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభం నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, జిల్లా మహిళా సమాఖ్యలు, స్వయం సహాయక సంఘాల సభ్యులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆంగ్లంలో వివరాలు వెల్లడించే ప్రయత్నం చేయగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలుగజేసుకుని తెలుగులో మాట్లాడాలని అన్నారు. ఈ కాన్ఫరెన్స్?లో స్వయం సహాయక సంఘాల సభ్యులు కూడా ఉన్నారని, వారందరికీ అర్థమయ్యేలా వీలైనంత వరకు తెలుగులో మాట్లాడాలని ఆయన సూచించారు. దీంతో కలెక్టర్ గరిమ తెలుగులో వివరాలు వెల్లడించారు.

## పోలీసుల కస్టడికి ఐ బొమ్మ రవి




**హైదరాబాద్ పెన్ పవర్:**ఐ–బొమ్మ నిర్వాహకుడు ఇమంది రవిని పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. అతడిని బషీర్‌బాగ్‌లోని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పైరసీ కేసుకు సంబంధించి వివిధ కోణాల్లో అధికారులు ప్రశ్నిస్తున్నారు. ఇమంది రవిని ఐదు రోజుల పాటు పోలీసు కస్టడీకి అప్పగిస్తూ నాంపల్లి కోర్టు ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే. ఈ కేసులో అతని నుంచి మరిన్ని వివరాలు రాబట్టేందుకు వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని సైబర్ క్రైమ్ పోలీసులు నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, ఇరువైపుల వాదనలు విన్న న్యాయమూర్తి ఐదు రోజుల కస్టడీకి అనుమతి ఇచ్చారు. భారతీయ భాషల్లోని 21 వేల సినిమాలను పైరసీ చేసిన రవిని నగర సైబర్ క్రైమ్ పోలీసులు ఇటీవల అరెస్టు చేశారు. కరేబియన్ దీవులు కేంద్రంగా చేసుకుని ఆరేళ్లుగా 66 మిర్రర్ వెబ్‌సైట్‌లలో పైరసీ సినిమాలు అప్‌లోడ్ చేసినట్లు గుర్తించారు. అంతేకాకుండా, 50 లక్షల మంది డేటా సేకరించి సైబర్ నేరస్థులు, గేమింగ్ బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులకు విక్రయించి సొమ్ము చేసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు

# బీజేపీలో జూబ్లీయుద్ధం

**హైదరాబాద్, నవంబర్ 20 పెన్ పవర్:**తెలంగాణ బీజేపీలో మరో వివాదం నెలకొంది. అగ్రనేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. మతతత్వం తెలంగాణలో చెల్లుబాటు కాదని ఈటల రాజేందర్ అంటే బరాబర్ హిందుత్వ అజెండాతోనే ప్రతి ఎన్నికల్లో పోటీ చేస్తామంటూ బండి సంజయ్ కౌంటర్ ఇచ్చారు. ఎప్పటి నుంచో పార్టీలో ప్రాధాన్యత దొరకడం లేదని భావిస్తున్న ఈటల సమయం వచ్చినప్పుడల్లా రాష్ట్రంలోని అగ్రనేతలపై గరం అవుతున్నారు. ఇప్పుడు ఈ ఇద్దరి నేతల మధ్య నెలకొన్న మాటల యుద్ధం ఏ తీరానికి చేరుతుందో అన్న చర్చ మొదలైంది.జూబ్లీహిల్స్ ఉపఎన్నిక బీజేపీలో కకాపుట్టిస్తోంది. ఇందులో కేవలం మతతత్వ అజెండాతో వెళ్లడం వల్ల తీవ్రనష్టం వట్టిల్లిందని డిపాజిట్ కూడా రాకుండా పోయిందని ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బండి సంజయ్ లాంటివాళ్లు దీన్ని కేవలం ఒక మతానికి పరిమితమై ప్రసంగం చేయడంతో దెబ్బకొట్టిందని కూడా చెప్పుకొచ్చారు. ఎన్నికల ప్రచారంలో రోడ్లు బాగు చేస్తామనో, ఈ అభివృద్ధి పథకాన్ని తీసుకొస్తామనో చెప్పాలి కానీ కులం,మతం పేరుతో చేసే రాజకీయం ఎల్లకాలం నడవదని చెప్పుకొచ్చారు. డైరెక్ట్‌గా బండి సంజయ్ పేరు చెప్పకపోయినా ఆయన ప్రసంగాలకు ఈటల రాజేందర్ కౌంటర్ ఇచ్చారు.దీనికి బండి సంజయ్ కరీంనగర్‌లో కౌంటర్ ఇచ్చారు. ఎవరు ఏం అనుకున్నా సరే బీజేపీ మతతత్వ పార్టీయేనని బండి స్పష్టం చేశారు. కేంద్రంలో మూడు సార్లు అధికారం చేపట్టింది కేవలం హిందూ ఓట్లతోనేనని ఇకపై కూడా వారి వల్లే అధికారం చేపడతామని అన్నారు. జూబ్లీహిల్స్‌లో ఓడిపోయినా తమ నినాదం మాత్రం మారబోదని చెప్పుకొచ్చారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా ఇదే నినాదంతో వెళ్తామని స్పష్టం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా హిందుత్వ నినాదంతోనే ఎన్నికలు చేస్తామని అధికారంలోకి వస్తామన్నారు. ఈటల గతంలో గెలిచిన హుజూరాబాద్ నియోజకవర్గంలోనే బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మధ్య కాలంలో ఈటల రాజేందర్ చేస్తున్న కామెంట్స్ నేరుగా తెలంగాణలోని బీజేపీ నాయకులను టార్గెట్ చేస్తున్నట్టు ఉన్నాయి. ప్రయార్టీ తగ్గిస్తూ తొక్కేసే ప్రయత్నం చేస్తున్నారని ఈటల వర్గం భావిస్తోంది. తమకు అవకాశాలు రాకుండా కొందరు టార్గెట్ చేస్తున్నారని అంటున్నారు. అందులో భాగంగానే చేతి వరకు వచ్చిన అధ్యక్షపదవి కూడా చేజారిందని అంటున్నారు. ఇప్పుడు పార్టీ పదవుల్లో కూడా ఈటల వర్గానికి ప్రాధాన్యత దక్కడం లేదని అసంతృప్తితో ఉన్నారు. ఇంతలో జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితంపై ఈటల చేసిన కామెంట్స్ వైరల్ అయ్యాయి. మరోవైపు ఈటల కామెంట్స్‌కు ఇన్ని రోజులు సైలెంట్‌గా ఉన్న నేతలు ఇప్పుడు కౌంటర్ ఇవ్వడం రాజకీయాలు ఆసక్తిగా మారుతున్నాయి.

# అర్బన్ నక్సలైట్లు కోట్లు సంపాదిస్తున్నారు: బండి

**హైదరాబాద్ నవంబర్ 20: పెన్ పవర్:**అర్బన్ నక్సలైట్లు చిన్న పిల్లలు తుపాకులు పట్టుకొని అడవులకు వెళ్లమని రెచ్చగొడుతున్నారని బిజెపి కేంద్రమంత్రి బండిసంజయ్ తెలిపారు. అర్బన్ నక్సలైట్లు పట్టణాల్లో ఎసి గదుల్లో కూర్చుని ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కార్లలో తిరుగుతూ

సొంత పైరవీలు చేసుకుంటూ కోట్లు సంపాదిస్తున్నారని, అర్బన్ నక్సలైట్లు తమ మాటలతో యువతను, మిగతా వారిని లొంగిపోవాలని చెప్పకుండా రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. ప్రధాని నరేంద్రమోడీ చేస్తున్న అభివృద్ధిని అడవుల్లో ఉన్నవారు కూడా గ్రహించారని, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ప్రాసిక్యూషన్ కు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అనుమతిపై ఇప్పుడు కాంగ్రెస్ ఏం చెప్తుందని బండి ప్రశ్నించారు. బిఆర్ఎస్, బిజెపి ఒకటే అని విమర్శించిన సిఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు ఏం మాట్లాడతారని, ఇన్నాళ్లు గవర్నర్ అనుమతి ఇవ్వొద్దనే సిఎం రేవంత్ రెడ్డి కోరుకున్నారని ధ్వజమెత్తారు. గవర్నర్ అనుమతి ఇచ్చారు కదా అని ఇప్పుడు సిఎం ఏం చేస్తారో చూడాలని అన్నారు. అవినీతిపరుల ఆస్తుల జప్తు చేస్తానని గతంలో రేవంత్ రెడ్డి అన్నారని బండిసంజయ్ పేర్కొన్నారు.

# జగన్ అలా వచ్చారు.. వెళ్లారు

**హైదరాబాద్ పెన్ పవర్:**ఆదాయానికి మించిన అక్రమాస్తుల కేసులో వైసీపీ అధినేత జగన్ హైదరాబాద్‌లోని నాంపల్లి సీబీఐ కోర్టుకు హాజరయ్యారు. కోర్టు ప్రాంగణంలోకి వెళ్లిన తర్వాత జగన్ తొలుత వెయిటింగ్ గదిలోకి వెళ్లారు. విచారణ ప్రారంభం కాగానే, కోర్టు సిబ్బంది 'ఏ1 వైఎస్ జగన్మోహన్ రెడ్డి' అని పిలిచారు. వెంటనే ఆయన కోర్టు హాల్లోకి ప్రవేశించి, న్యాయమూర్తికి నమస్కరించారు. అనంతరం, న్యాయమూర్తి సూచన మేరకు హాజరు పట్టికలో సంతకం చేశారు. ఈ ప్రక్రియ ముగిసిన వెంటనే జగన్‌ను కోర్టు నుంచి వెళ్లేందుకు జడ్జి అనుమతించారు. విచారణ సందర్భంగా జగన్ ను జడ్జి ఎలాంటి ప్రశ్నలు అడగలేదు. కేవలం ఆయన హాజరును మాత్రమే జడ్జి పరిగణనలోకి తీసుకుని, సంతకం చేయించుకుని పంపించి వేశారు. రాబోయే రోజుల్లో పిటిషన్లపై విచారణ జరగనుంది.ఈ కేసులో జగన్ తదుపరి విచారణకు ఎప్పుడు హాజరు కావాలనే అంశంపై న్యాయస్థానం త్వరలో నిర్ణయం తీసుకోనుంది. మరోవైపు, కోర్టు నుంచి బయటకు వచ్చిన జగన్, నేరుగా



హైదరాబాద్‌లోని తన నివాసమైన లోటస్ పాండ్‌కు వెళ్లారు. లోటస్ పాండ్ వద్దకు అప్పటికే పెద్ద సంఖ్యలో వైసీపీ శ్రేణులు చేరుకున్నాయి. లోటస్ పాండ్ లోకి కేవలం కొద్ది మంది కీలక నేతలు మాత్రమే వెళ్లారు. ః

**ఎదురుపడ్డా సునీత**

హైదరాబాద్‌లోని నాంపల్లి సీబీఐ కోర్టులో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసుకు సంబంధించి ఆయన కుమార్తె డాక్టర్ సునీత, అక్రమాస్తుల కేసు విచారణ నిమిత్తం వైసీపీ అధినేత ఒకే సమయంలో కోర్టుకు హాజరయ్యారు. అయితే, కోర్టు ప్రాంగణంలో ఎదురుపడినప్పటికీ జగన్ తన సోదరి సునీతను పలకరించకుండానే వెళ్లిపోవడం గమనార్హం.వివరాల్లోకి వెళితే, వివేకా హత్య కేసులో సీబీఐ దర్యాప్తును కొనసాగించాలన్న పిటిషన్‌పై వాదనల కోసం సునీత కోర్టుకు వచ్చారు. అదే సమయంలో, తనపై ఉన్న అక్రమాస్తుల కేసు విచారణలో భాగంగా జగన్ కూడా అక్కడికి చేరుకున్నారు. ఈ క్రమంలో కోర్టులో సునీతను చూసినప్పటికీ, జగన్ ఆమెతో మాట్లాడకుండా, పలకరించకుండానే ముందుకు సాగిపోయారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు కీలక వ్యక్తులు, వేర్వేరు కేసుల నిమిత్తం ఒకేసారి కోర్టుకు రావడం, కనీసం పలకరించుకోకపోవడం అక్కడున్న వారిని ఆశ్చర్యపరిచింది. వివేకా హత్య కేసులో తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, బాబాయ్ కుమార్తెను జగన్ పలకరించకపోవడం రాజకీయంగానూ చర్చనీయాంశంగా మారింది.

# మహిళలకు చీరలు ఇస్తే వారు "కోటీశ్వరులు" ఎట్లా అవుతారు..

**హైదరాబాద్ నవంబర్ 20: పెన్ పవర్:**బీనిన్న సీఎం రేవంత్ రెడ్డి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కానీ కోటి మంది మహిళలకు చీరలు ఇస్తే వారు "కోటీశ్వరులు" ఎట్లా అవుతారో మహిళలందరూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. చీరల పంపిణీ ద్వారా మహిళల ఉన్నతి, తెలంగాణ ప్రగతి జరుగుతుందని రేవంత్ రెడ్డి చెబుతున్నారు. చీరలు ఇస్తే మహిళల ఉన్నతి ఎట్లా జరుగుతుంది? దాని ద్వారా తెలంగాణ ప్రగతి ఎట్లా జరుగుతుంది? అనేది రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డి డిమాండ్ చేసారు. గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ సారె రూపంలో చీరలు పెట్టాలని ఒక ఆలోచన వచ్చింది – అది మంచిదే.కానీ%ా% సారె అంటే రేవంత్ రెడ్డి కి అర్థం తెలుసా? సారె ఎవరు ఎవరికి, ఏ సందర్భంలో ఇస్తారు అనేది రేవంత్ రెడ్డికి తెలుసా?సారె అంటే ౹ బియ్యం నుంచి బంగారం వరకూ, పుట్టింటి వాళ్లు ఆడపిల్లలకు ఇచ్చే ఒక ఆభరణం. దాన్ని మీరు ఏ సందర్భంలో ఇస్తున్నారు? అనేది ముఖ్యంగా రేవంత్ రెడ్డి గారు తెలుసుకోవాలి.రేవంత్ రెడ్డికి నిజంగా మీ బానిసత్వ స్వభావాన్ని నిరూపించుకోవాలని అనిపిస్తే ౹ ఇందిరాగాంధీ జయంతి నుంచి సోనియా గాంధీ జయంతి (డిసెంబర్ 9) వరకు 21 రోజులు జపమాల వేసుకోండి. వారికి పొర్లుదండాలు పెట్టండి. కానీ సారె రూపంలో ఆడబిడ్డల తెలంగాణ సాంప్రదాయాన్ని అవమానించొద్దు.ఈ రాష్ట్రంలో కోటి 68 లక్షల మహిళలు ఉన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం కేవలం కోటి చీరలు మాత్రమే పంచుతానంటోంది. మిగతా 68 లక్షల మహిళలు ఎందుకు కనిపించడం లేదు..?సారె



పెట్టాలంటే దానికి ఒక సందర్భం ఉంటుంది. మరి ఇప్పుడు ఏ పండగ ఉంది?కాంగ్రెస్ ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత ౹ రెండు దసరాలు, రెండుసార్లు దీపావళి, రెండు ఉగాదులు.. ఇలా పండుగలు వచ్చాయి. అప్పుడు గుర్తుకురాని మహిళలు.. ఇప్పుడు అకస్మాత్తుగా ఏ సందర్భంలో గుర్తొచ్చారు? ఇప్పుడు సడెన్‌గా వారి మీద ప్రేమ కురిపించి చీరలు పెట్టడం వెనుక అర్థం ఏంటి?అదికాక ౹ ఈ చీరల పంపిణీని విడతల వారీగా చేస్తున్నారు. మొదటి విడత ౹ డిసెంబర్ 9 వరకురెండో విడత ౹ మార్చిలో. మొదటి విడతలో 65 లక్షల చీరలు గ్రామీణ మహిళలకు, రెండో విడతలో 35 లక్షల చీరలు అర్బన్ మహిళలకు. ఎందుకు?ఎందుకంటే డిసెంబర్ 15న గ్రామ పంచాయతీ ఎలక్షన్ల నోటిఫికేషన్ విడుదల చేస్తారు.తర్వాత లోకల్ బాడీ ఎలక్షన్స్. అందుకే ౹ మహిళలను మోసం చేయడానికి, మహిళ ఓటు బ్యాంక్ కోసం కొత్త డ్రామా తెరపైకి తెచ్చారు.రేవంత్ రెడ్డి కొత్తగా నేర్చుకున్నది ఏమిటంటే ౹ పక్క రాష్ట్రాల ఎలక్షన్ ఫలితాలు. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్ ౹ ఎక్కడైతే మోదీ "లఖ్ పతి దీదీ" వంటి స్కీమ్స్ వల్ల మహిళలకు ప్రయోజనం జరిగిందో అక్కడ మహిళల ఓటు బ్యాంకు ఎలా పెరిగిందో చూసి%ా% "తమకెందుకు ఇదే ఆలోచన రావద్దు?" అని అనుకున్నారు.మహిళలు.. భవిష్యత్తులో వాళ్ళ కాళ్ల మీద నిలబడేలా సంక్షేమ కార్యక్రమాలు చేస్తే బాగుంటుంది. కాని కేవలం ఎన్నికల వేళ చీరలు ఇచ్చి మోసం చేయాలనుకోవడం దుర్మార్గం.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలన్నింటిని ఇప్పుడు తుడిచేసుకోవాలని చూస్తున్నారు. అధికారపీఠంలోకి వచ్చేముందు మహిళలకు ఇచ్చిన వాగ్దానాలు ఎందుకు అమలు చేయడంలేదు?మహిళలు గుర్తు చేసుకోవలసిన విషయం: కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు చీరలు పంపిణీ చేస్తున్న ఉద్దేశ్యం రాబోయే లోకల్ బాడీ ఎలక్షన్స్ కోసం మాత్రమే. కేంద్ర ప్రభుత్వం మహిళా సమృద్ధి యోజన కింద ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ క్రియేట్ చేసుకుని, వాళ్లకు ట్రైనింగ్ సెషన్స్ ఇచ్చి, మైక్రో క్రెడిట్స్ అందించే విధంగా ఆదుకుంటోంది.అలాగే, నాబార్డ్, బ్యాంక్ లింకేజ్ ద్వారా క్రెడిట్స్ అందించడం కూడా ఈ పథకాల కింద జరుగుతుంది.కేంద్ర ప్రభుత్వం ఈ స్కీమ్స్ ను మన రాష్ట్రంలోని సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ కి ఇచ్చినా, రాష్ట్ర ప్రభుత్వం అవి మహిళలకు అందించకుండా కేవలం ఓటు బ్యాంక్‌గా మాత్రమే చూస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మహిళలను ఏవైతే చీరల ద్వారా మోసం చేయాలనుకుంటుందో.., మహిళలు ఆ చీరలనే కట్టుకొని కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేస్తారు.అభయహస్తం అంటూ కాంగ్రెస్ పార్టీ చూపుతున్నదాన్ని, మహిళలే భస్మాసుర హస్తంగా మార్చి తగిన బుద్ధిచెబుతారబని హెచ్చరించారు.

## సర్పంచ్ ఎన్నికలు జరపకపోవడం వల్ల వల్లకాడులుగా మారిన గ్రామాలు

**కరీంనగర్ నవంబర్ 20: పెన్ పవర్:** సర్పంచ్ ఎన్నికలు జరపకపోవడం వల్ల గ్రామాలు వల్లకాడులుగా మారాయని బిజెపి ఎంపి ఈటల రాజేందర్ తెలిపారు. బల్బులు పెట్టే వాళ్ళు లేరని, మురికి కాలువలు సాఫ్ చేసేవారు లేరని విమర్శించారు. గురువారం ఈటల మీడియాతో మాట్లాడారు. ప్రజల అవసరాలను పట్టించుకునే నాథుడే లేడని, 15 ఫైనాన్స్ కమిషన్ నిధులు, ఫర్ క్యాపిటా నిధులు ఎన్నికలు జరగకుంటే రావు అని, అవి వస్తేనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు. రెండేళ్లుగా అభివృద్ధి కుంటుపడిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గుర్తు ఉండదని, గ్రామాల్లో ఉండి ప్రజలకు సేవ చేసి సమస్యలను పరిష్కరిస్తానని విశ్వాసం కల్పించే వారిని ఎన్నుకుంటారని తెలియజేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎక్కువ మందిని గెలిపించడానికి బిజెపి నాయకుడిగా తన ప్రయత్నం చేస్తున్నానని, బిల్లులు రాక సర్పంచులు, ఉపసర్పంచ్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, బకాయిలన్నీ వెంటనే చెల్లించి పోటీ చేసే వారిలో విశ్వాసాన్ని నెలకొల్పాలని ఈటల డిమాండ్ చేశారు. మా నాయకుల మధ్య విభేదాలు ఉన్నాయనేది కొన్ని ఛానెల్స్, యూ ట్యూబ్ చానల్స్, సోషల్ మీడియా సృష్టిస్తున్నాయని మండిపడ్డారు.

## దేశ వ్యాప్తంగా సన్నబియ్యం పంపిణీ అంశంపై నిర్ణయం తీసుకుంటాం

### కేంద్ర ఆహారం, ప్రజా పంపిణీ, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి

**హైదరాబాద్ నవంబర్ 20 పెన్ పవర్:**దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో రేషన్ షాపుల ద్వారా వినియోగదారులకు సన్నబియ్యం సరఫరా చేస్తున్నామని కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వివరించారు. హైదరాబాద్ నగరానికి వచ్చిన కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి గురువారం ఉదయం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రజలకు సన్నబియ్యం పంపిణీ అంశంపై వివరించారు. ప్రజలు తినే బియ్యం సరఫరా చేసినప్పుడే ఆ సంక్షేమ పథకం ఉద్దేశం నెరవేరుతుందని అన్నారు. తెలంగాణలో అమలు చేస్తున్నట్టుగా దేశ వ్యాప్తంగా వినియోగదారులకు సన్నబియ్యం పంపిణీ చేసే అంశాన్ని కేంద్రం పరిశీలించాలని సెంట్రల్ మినిస్టర్ కు ముఖ్యమంత్రి సూచించారు. ఈ విషయంలో అవసరమైతే సమగ్రంగా అధ్యయనం చేసి తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. పూర్తి స్థాయి అధ్యయనం జరిపిన తరువాత దేశ వ్యాప్తంగా సన్నబియ్యం పంపిణీ అంశంపై నిర్ణయం తీసుకుంటామని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి తెలిపారు. సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ప్రశ్నించే వారి గొంతులు నొక్కే ప్రయత్నం చేస్తోంది

### బిఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు

**హైదరాబాద్ నవంబర్ 20: పెన్ పవర్:**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నించే వారి గొంతులు నొక్కే ప్రయత్నం చేస్తోందని బిఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ రాజకీయకక్ష సాధింపు చర్యలకు ఇది పరాకాష్ట అని అన్నారు. ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసులో కెటిఆర్ ను ఎసిబి విచారించేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతించడంపై హరీశ్ రావు స్పందించారు. ప్రతిపక్ష నేతలను వేధించడమే సిఎం రేవంత్ రెడ్డి పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచిన కెటిఆర్ అక్రమ కేసులు పెట్టారని, స్థానిక ఎన్నికల్లో రాజకీయలబ్ధి కోసం చిల్లర డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. కెటిఆర్ కు బిఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుందని హరీశ్ రావు పేర్కొన్నారు.

# చిక్కుల్లో కేటీఆర్



**హైదరాబాద్ పెన్ పవర్:**

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరో పెద్ద షాక్ తగిలింది. హైదరాబాద్‌లో జరిగిన ఫార్ములా E రేసు కేసులో అవినీతి ఆరోపణలపై కేటీఆర్‌పై ప్రాసిక్యూషన్ చేయడానికి తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆమోదం తెలిపారు. ఏసీబీ ఈ కేసులో కేటీఆర్‌ను %ూ%1గా చూపిస్తూ త్వరలోనే చార్జ్‌షీట్ దాఖలు చేయనుంది. ఈ కేసు దర్యాప్తు 2024 డిసెంబర్‌లో ప్రారంభమైంది. కేటీఆర్ ఇప్పటికే నాలుగుసార్లు విచారణను ఎదుర్కొన్నారు. హైదరాబాద్‌లో 2023లో జరిగిన ఫార్ములా E ఎలక్ట్రిక్ కార్ రేసు ఈవెంట్‌కు సంబంధించిన అవినీతి ఆరోపణలే కేటీఆర్‌పై కేసు పునాది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేటీఆర్ ఈ ఈవెంట్‌ను హైదరాబాద్‌కు తీసుకురావడానికి కాంట్రాక్టులు ఒకే కంపెనీకి ఇచ్చినట్టు ఆరోపణలు వచ్చాయి. ఈ కంపెనీ తరపున బీఆర్ఎస్ పార్టీకి 50 కోట్ల విలువైన ఎలక్టోరల్ బాండ్లు ఇచ్చారని, ఇది 'క్విడ్ ప్రోకో'రూపంలో ఉందని ఏసీబీఅభిప్రాయపడింది. ?600 కోట్లకు అవినీతి జరిగి ఉండొచ్చని అంచనా. హైదరాబాద్ మెట్రో డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) అధికారులపై కడా అవినీతి ఆరోపణలు వచ్చాయి. ఏసీబీ ఎఫ్ఐఆర్‌లో కేటీఆర్‌ను ప్రధాన నిందితుడుగా చూపించింది. ముఖ్యమంత్రి కేసీఆర్ కుమారుడిగా, IT, పరిశ్రమల మంత్రిగా ఉండగా కాంట్రాక్టులు ఆమోదంలో కీలక పాత్ర పోషించారని అభియోగం. ఈ కేసులో సీనియర్ IAS అధికారి ఆర్వింద్ కుమార్ (A2), హెచ్ఎండీఏ చీఫ్ సర్ఫరాజ్ అహ్మద్ (A3) కూడా నిందితుల జాబితాలో ఉన్నారు. కాంట్రాక్టులు అక్రమంగా ఇవ్వడం, అధికార దుర్వినియోగం, రాష్ట్రానికి నష్టం కలిగించడం వంటి ఆరోపణలతో 2024 డిసెంబర్ 18న ఏసీబీ కేసును నమోదు చేసింది. ఏసీబీ దర్యాప్తు 2024 చివరి నుంచి జరుగుతోంది. కేటీఆర్‌ను నాలుగుసార్లు (ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్, మేలో) విచారించారు. ప్రతి సారి 8-10 గంటల పాటు విచారణ సాగింది. దర్యాప్తులో ఎలక్టోరల్ బాండ్ల ట్రాన్సాక్షన్లు, కాంట్రాక్టు డాక్యుమెంట్లు, ఫైనాన్షియల్ రికార్డులు పరిశీలించారు. కేటీఆర్ ఇదంతా రాజకీయ కుట్ర అని ఇదో లొట్టపీసు కేసు అని కొట్టిపారేస్తూ వచ్చారు. దమ్ముంటే అరెస్టు చేయాలనికూడా ప్రభుత్వానికి సవాల్ చేశారు.

**గవర్నర్ అనుమతి ఎందుకు అవసరం**

కేసు విచారణలో భాగంగా 2025 సెప్టెంబర్ 9న ఏసీబీ తన ఫైనల్ రిపోర్ట్‌ను ప్రభుత్వానికి సమర్పించింది. దీనిలో కేటీఆర్‌పై ప్రాసిక్యూషన్ చేయడానికి గవర్నర్ అనుమతి కోరింది. 2025 సెప్టెంబర్‌లో ఏసీబీ గవర్నర్‌కు అనుమతి కోరిన తర్వాత, ఇన్ని రోజులకు ఆయన ఆమోదం తెలిపారు. పీసీ యాక్ట్ ప్రకారం ప్రకారం గవర్నర్ అనుమతి లేకుండా మాజీ మంత్రులపై అవినీతి కేసులు నమోదు చేయడానికి వీలు లేదు. ఈ కేసుపై త్వరలో కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేస్తారు. విచారణ ప్రారంభమవుతుందని ఏసీబీ వర్గాలు చెబుతున్నాయి. తర్వాత ఆయన్ని మరింత లోతుగా విచారించేందుకు అవకాశం లభించనుంది. వీలైతే అరెస్టు కూడా చేసే అధికారం దర్యాప్తు బృందానికి ఉంటుంది. ఈకేసులోనే ఏసీబీ వెలుగులోకి తీసుకొచ్చిన వివరాలతో ఈడీ కూడా ఎంట్రీ ఇచ్చింది. ఇప్పుడు ఆ కేసు దర్యాప్తులో ఏం జరగొచ్చనే ఉత్కంఠ కూడా నెలకొంది.

**కవిత ఫైర్...**

ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను విచారించేందుకు ఏసీబీకి రాష్ట్ర గవర్నర్ అనుమతి ఇవ్వడంపై ఆయన సోదరి, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలపై ఆమె తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఇతరులపై కేసులు పెట్టడం తప్ప బీజేపీకి మరో పని లేదని ఆమె ఎద్దేవా చేశారు.ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఈ వైఫల్యం కారణంగా బస్తీల్లో ప్రజల ముఖం చూసే ధైర్యం కూడా కాంగ్రెస్ నేతలకు లేదని విమర్శించారు. అందుకే ప్రజల దృష్టిని మరల్చేందుకు ప్రతిపక్ష నేతలపై కుట్రపూరితంగా కేసులు పెడుతున్నారని ఆమె మండిపడ్డారు.దేశంలో ప్రస్తుతం కుట్రపూరిత రాజకీయాలు నడుస్తున్నాయని, అందుకు తెలంగాణలోనే అనేక ఉదాహరణలు ఉన్నాయని కవిత అన్నారు. అయితే ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, దేశంలో చట్టం, న్యాయం ఉన్నాయని గుర్తుచేశారు. ఈ రాజకీయ కుట్రలను ప్రజలు తిప్పికొడతారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. తాము నంబర్ వన్ అయితే, మిగతా వాళ్లంతా 2, 3, 4 స్థానాల్లోనే ఉంటారని ఆమె వ్యాఖ్యానించారు.

**ఇప్పుడేం చేస్తారు...**

ఫార్ములా ఈ-కారు రేసింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏసీబీ ప్రాసిక్యూషన్‌కు తెలంగాణ గవర్నర్ అనుమతిచ్చిన నేపథ్యంలో, ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీ ఏమి చెబుతుందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతించడాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, ఇప్పుడు ముఖ్యమంత్రి ఏమి చేస్తారో చూడాలని అన్నారు.బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని నిత్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శిస్తుంటారని ఆయన గుర్తు చేశారు. ఇన్నాళ్లూ గవర్నర్ అనుమతి ఇవ్వవద్దనే ముఖ్యమంత్రి కోరుకున్నారని వ్యాఖ్యానించారు. అవినీతిపరుల ఆస్తులను జప్తు చేస్తామని రేవంత్ రెడ్డి గతంలో అన్నారని, ఇప్పుడు గవర్నర్ అనుమతి ఇచ్చినందున ఆ దిశగా ఏమైనా చర్యలు తీసుకుంటారా అని ఆయన ప్రశ్నించారు.మావోయిస్టుల అంశంపై కూడా బండి సంజయ్ స్పందించారు. అర్బన్ నక్సలైట్లు చిన్నపిల్లలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. కార్లలో తిరుగుతూ సొంత పైరవీలు చేసుకుంటూ కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని అమాయక యువత అర్థం చేసుకోవాలని సూచించారు

# గిట్టుబాటు ధర లేదని పత్తి పంటకు నిప్పంటించిన రైతు

**హైదరాబాద్ పెన్ పవర్:**

: ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి పోతే అన్నదాతలు అడుగడుగునా అవస్థలు పడుతున్నారు. నారు వేసినప్పటి నుంచి పంట పండి విక్రయించేంత వరకు అన్ని ఇబ్బందులే. కాలం కలిసి వచ్చి విక్రయానికి మార్కెట్‌కు తరలిస్తే నిబంధనల పేరిట నిలువు దోపిడే.ధర వస్తుందని గంపెడాశతో పంట పండిస్తే గిట్టు ధర రాక చివరకు ఓ రైతు కన్నీరు కారుస్తూ పంటను స్వయాన దహనం చేసుకున్నాడు. నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం ఆవంచ గ్రామంలో ఓ రైతు తనకున్న మూడు ఎకరాలలో అనేక వ్యయ ప్రయాసాల కోర్చి, ప్రకృతిని తట్టుకుని పత్తి పంటను పండించాడు.ప్రస్తుతం పత్తి పంటకు గిట్టుబాటు ధర లేక, కూలీల ధరలు భరించలేక మూడు ఎకరాల పత్తి పంటకు నిప్పు పెట్టుకున్నాడు. పంట పండించడం ఎంత కష్టమో, అమ్ముకోవడం అంతకన్నా కష్టంగా మారిందని ఆ రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.